మెదక్, మే 14 :

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 'చేయూత' పెన్షన్ల లబ్ధిదారులు మృతిచెంది తే వారి పేరును జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించిం ది. జాతీయ సామాజిక భద్రతా పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 'చేయూత' పథకం కింద వృద్ధాప్య, వింతంతు, దివ్యాంగ, ఒంటరి మహిళ, చేనేత, గీత కార్మిక, తదితర వర్గాలకు పెన్షన్లు అందిస్తోంది. అయితే పెన్షన్‌దారులు మృతిచెందితే వారిని లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందు కు ప్రత్యేక ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నెల 15 నుంచి జూన్ 15వ తేదీ వరకు గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చేపట్టనుంది. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, జీపీవోలు, మునిసిపాలిటీల్లో వార్డు ఆఫీసర్లు 'చేయూత' లబ్ధిదారుల జాబితాతో ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. జిల్లాలోని 17 మండలాలు, ఆరు మునిసిపాలిటీల్లో వివిధ కేటగిరి ల్లో 96,425 మంది లబ్ధిదారులు ఉన్నారు. అయితే వీరిలో కొంతమంది మృతిచెందినా, వారి వారసులు ఈ విషయాన్ని డీఆర్‌డీవో, మెప్మా వంటి విభాగాలకు సమాచారం అందించడం లేదు. దీంతో లబ్ధిదారుల పేరున బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ సొమ్ము జమవుతుండగా, వారి వారసులు ఏటీఎం ద్వారా నగదును ఉపసంహరించుకుంటున్నారు. ఫలితంగా ఈ పథకం దుర్వినియోగం అవుతున్నట్టు ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి రావడంలో ఆధునిక శాస్త్ర, సాంకేతికతను వినియోగించి లబ్ధిదారులు జీవించి ఉన్నట్టు లైవ్‌నెస్ అథెంటికేషన్‌ను అప్‌లోడ్ చేయనున్నారు.



# నేటి నుంచి చేయూత ఇంటింటి సర్వే

మృతిచెందిన లబ్ధిదారుల పేర్ల తొలగింపు - సాంకేతికత వినియోగంతో లబ్ధిదారుల జీవన ధ్రువీకరణ

### నిరుపేదలైన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు

## ఉన్నత విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

-బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు (దీబూా) 2026-27 సంవత్సరంలో ప్రవేశం కొరకు లక్కీ డిప్

-మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (ప్రజాజ్యోతి )14 మే :** నిరుపేదలైన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యను అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ లక్షాన్ని అందరు సద్వినియోగం చేసుకొని మంచి విద్యా బుద్దులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. గురువారం గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశాల కోసం విద్యార్థుల ఎంపికను లక్కీ డిప్ ద్వారా ...

మిగతా 3లో...

### ప్రభుత్వ పాఠశాలలను

## బలోపేతం చేయాలి

### హెచ్ఎం భాస్కర్



**రామచంద్రపురం(మే 14 ప్రజాజ్యోతి):** ప్రభుత్వపాఠశాలలనుబలోపేతంచేయాల్సినబాధ్యత అందరిపై ఉందని తెల్లాపూర్‌జిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు..

2లో...

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి హెచ్ఎం భాస్కర్

**రామచంద్రపురం(మే 14 ప్రజాజ్యోతి):** ప్రభుత్వపాఠశాలలనుబలోపేతంచేయాల్సినబాధ్యత అందరిపై ఉందనితెల్లాపూర్జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) భాస్కర్ పేర్కొన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో "బడిబాట"కార్యక్రమాన్ని స్థానికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నేతృత్వంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి తెల్లాపూర్ పట్టణ వీధుల్లో అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీ అనంతరం పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థులకు కొత్తగా ప్రవేశాలు కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా డిజిటల్



తరగతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తుచేశారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రైవేట్ విద్యాసంస్థలకు పంపి ఆర్థికంగా నష్టపోకుండా, ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యేను జన్మదిన శుభాకాంక్షలు

## -తెలిపిన మొహమ్మద్ అబ్దుల్లా



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 14:** నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన స్వగృహంలో పిఆర్టీయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈజేఏసీ కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్లా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన విద్యా విధానం, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి, ఉపాధ్యాయుల సమస్యలు, విద్యా రంగంలో చేపట్టాల్సిన సంస్కరణలు తదితర అంశాలపై వారు విస్తృతంగా చర్చించారు. ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల భవిష్యత్తు కోసం తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

# అనాథ శవానికి అంతిమ తోడు మానవత్వాన్ని చాటుకున్న వీణ ఫౌండేషన్







**రామచంద్రపురం(మే 14 ప్రజాజ్యోతి):** ఎవరో తెలియదు.. ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు.. కనీసం కడసారి చూపు చూసేందుకు కుటుంబ సభ్యులు కూడా లేరు. సమాజం అతడిని ఒక 'అనాథ శవం'గా చూసి వదిలేసింది. కానీ, ఆ నిస్సహాయ స్థితిలో ఉన్న గుర్తుతెలియని యువకుడికి తామున్నాం అంటూ వీణ= ఫౌండేషన్ మానవత్వంతో ముందుకొచ్చింది. ఆ యువకుడి చివరి ప్రయాణాన్ని గౌరవప్రదంగా నిర్వహించి సమాజంలో మాయమవుతున్న మనుషుల మధ్య మంచితనాన్ని మరోసారి నిరూపించింది. **తెల్లాపూర్‌లో విషాదం** ఃసంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం పరిధిలోని తెల్లాపూర్ +ఎవీజ డివిజన్, ఉస్మాన్ నగర్ సమీపంలో ఒక గుర్తుతెలియని యువకుడు మరణించాడు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించే ప్రయత్నం చేశారు. అయితే, ఆ యువకుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు కానీ, ఆధారాలు కానీ లభించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో విచారించినప్పటికీ అతని కుటుంబ సభ్యుల వివరాలు దొరకకపోవడంతో, ఆ మృతదేహం అనాథగా మిగిలిపోయింది. **నిజమైన సేవను చాటిన వీణ= ఫౌండేషన్** ఃకుటుంబ సభ్యులు లేక, అంత్యక్రియలు జరగడం కష్టంగా మారిన తరుణంలో వీణ= ఫౌండేషన్ రంగంలోకి దిగింది. సమాజం అతడిని అనాథగా భావించినా, "మన కుటుంబ సభ్యుడు" అనే భావనతో ఆ సంస్థ ప్రతినిధులు ముందుకు వచ్చారు. హిందూ సాంప్రదాయ పద్ధతుల ప్రకారం ఆ యువకుడికి అత్యంత గౌరవప్రదంగా అంతిమ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "ప్రతి మనిషి చివరి ప్రయాణం గౌరవంగా సాగాలి. సమాజం అనాథ శవం అని పిలిచినా.. మా ఫౌండేషన్ ఒక కుటుంబ సభ్యుడిలా భావించి చివరి వీడ్కోలు ఇవ్వడమే మేము చేసే నిజమైన సేవ" అని భావోద్వేగానికి లోనయ్యారు. చివరి క్షణాల్లో తోడుగా ఎవరూ లేకపోయినా, ఆ యువకుడి ఆత్మకు శాంతి కలగాలని సంస్థ ప్రతినిధులు ప్రార్థించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, నిరంతరం ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వీణ= ఫౌండేషన్ తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమాజం పట్ల బాధ్యతతో నిరంతరం శ్రమిస్తున్న ఈ సంస్థ సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి, మానవత్వం ఇంకా బతికే ఉందని చాటిన ఫౌండేషన్ సభ్యులను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు.

# ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డ్ ద్వార మా విన్నపం

## న్యాల్కల్ మండలంలోని మీర్జాపూర్ (బి) గ్రామ పోస్ట్ కార్యాలయం



**జహీరాబాద్, మే 14(ప్రజా జ్యోతి న్యూస్):** మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మాట్లాడుతూ.. మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా, విధాన నిర్ణయాలు తీసుకునే స్థానాలకూ చేరుకోవాలి. సమాజంలో అట్టడుగున ఉన్న మహిళలకు అత్యున్నత స్థాయి నిర్ణయాలు తీసుకునే బాధ్యతల్లో సరైన వాటా లభించేలా చూడాలి. సమాన ప్రాతినిధ్యం కోసం జనాభాలో సగభాగం ప్రజల గళాన్ని వినిపిస్తూ, ప్రధాన మంత్రికి పోస్ట్‌కార్డుల ఉద్యమశీ, నిర్వహించడం జరిగింది. రిజర్వేషన్ చట్టంలో ఓబీసీ కోటాతో పాటు మహిళా రిజర్వేషన్‌ను కూడా తక్షణమే అమలు చేయాలని, ఈ జూలై మాసంలో జరిగే పార్లమెంట్ సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలనీ కోరడం జరిగింది. ఈ కారిక్రమంలో మహిళా కాంగ్రెస్ న్యాల్కల్ మండల ముఖ్య నాయకు రాలు స్వరూప అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్నేహ జహీరాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సురేఖ, మహిళా కాంగ్రెస్ నాయకులు, వహీదా బేగం, రేణుక, స్వప్న, అంబికా కరిష్మా, గంగామణి, లలితా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## -జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వసంత్ రావు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 14:** ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వసంత్ రావు అన్నారు. గురువారం నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్, తుర్కపల్లి, మనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పిహెచ్‌సీలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన, ఈ-ఆరోగ్యం ఎంట్రీలు, ఎన్‌సీడీ వివరాలు, డైలీ అప్డేట్లు మరియు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, హెడ్‌క్వార్టర్స్‌లో విధిగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీన్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్లు తరని, హరిణి, జె. స్టాలిన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న. పి.చంద్ర శేఖర్ రెడ్డి



**కల్హే ర్. 14.ప్రజా జ్యోతిః** . సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ గ్రామము లో నూతన గృహ ప్రవేశ వేడుకలో చంద్ర శేఖర్ రెడ్డి. కల్హే ర్ సర్పంచు .ఉప సర్పంచ వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అధ్యక్షులు బూరుగుల పోచయ్య. పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు. గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 14:**
నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఉచిత కంటి పరీక్షలు, నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్తెలిపారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ..నారాయణ ఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 52 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారన్నారు. సుమారు 60 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికికంటిఅద్దాలను అందజేశామన్నారు. సింధు, నరేష్ కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యావసర వస్తువులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జన్మదినాన్ని సేవా కార్యక్రమాల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొంటూ, రక్తదానం చేసినరక్తదాతలకుమరియు కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ బాధ్యులు ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రాజ్‌కుమార్, సభ్యులు వెంకట్రావు, చంద్రశేఖర్ ఆచార్య, కిషోర్, రవికుమార్, పండరీనాథ్‌రావు, ముదసిర్, మహేష్, ప్రసన్న, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సభ్యురాలు బిఆర్ ఎస్ లో చేరిక

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 14:**
నర్సాపూర్ ఏమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వరిగుంతం 10 వ వార్డు సభ్యురాలు రేణుక రవి గులాబీ కండువా కప్పుకొని బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. గురువారం మండలంలోని వరిగుంతం గ్రామంలో గత కొన్ని రోజులుగా సర్పంచ్, ఉప సర్పంచ్ ల నేతృ త్వంలో ఇరువర్గాలు ఏర్పడడంతో గ్రామ అభివృద్ధి పట్ల సర్పంచ్ నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి 10వ వార్డు మెంబర్ గా పోటీ చేసి గెలుపొందిన నునావత్ రేణుక రవి ఆ పార్టీ కి గుడ్ బై చెప్పి నర్సాపూర్ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఒకరిపై ఒకరు ఎత్తులకు పై ఎత్తులు వేస్తు రాజకీయ సత్తాను చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పట్ల గల్ల మోహన్, నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ లు శ్రీధర్ గౌడ్, నిరుడి లక్ష్మయ్య, లంబాడి చందర్, నాయకులు ఎండి సాజిత్ ఖాన్, బూతిపురం శేఖర్ గౌడ్, వడ్ల శ్రీను, పిఎసిఎస్ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, మాజీ చైర్మన్ నర్సిములు, సత్తగౌడ్, నయీమ్ బాబా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీ పై జహీరాబాద్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

### - నీట్ నిర్వహణలో కేంద్రం అట్టర్ ప్లాప్- యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి




**జహీరాబాద్,మే14(ప్రజా జ్యోతి న్యూస్):**
పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నీట్ యూజీ- 2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీపై జహీరాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ పెద్దసంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా,అసెంబ్లీ అధ్యక్షులు నరేష్ గౌడ్, పట్లోళ్ళ.నాగిరెడ్డి మాట్లాడుతూ... నీట్ యూజీ -2026 నిర్వహణలో కేంద్రం అట్టర్ ఫ్లాప్ అయిందని విమర్శించారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ వెంటనే కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్‌సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా పత్రం లీకేజీతో దేశంలోని దాదాపు 23లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. లీకేజీ వ్యవహారంలో ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని ఆరోపించారు. 2021, 2024 ల్లో జరిగిన లీకేజీల నుంచి గుణపాఠం నేర్చుకోలేదని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు పేపర్ లీకేజీలకు కేరాఫ్‌గా మారాయని ధ్వజ మెత్తారు. ఇప్పటికైనా లీకేజీ సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ బబ్లూ, ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ సింగ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సోహేల్, ఆయా మండల అధ్యక్షులు రాఘవేందర్, సునీల్, ప్రధాన కార్యదర్శులు మోహీన్, నాయకులు సంతోష్ రెడ్డి, ఖాదర్, కార్తీక్, అక్బర్, అభిలాష్ యూత్ కాంగ్రెస్ నాయకులు భారీఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేదలైన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### -బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు (బీఏఎస్) 2026-27 సంవత్సరంలో ప్రవేశం కొరకు లక్కీ డిప్

### -మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్ (ప్రజాజ్యోతి )14 మే :**
నిరుపేదలైన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యను అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ లక్ష్యాన్ని అందరు సద్వినియోగం చేసుకొని మంచి విద్యా బుద్దులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. గురువారం గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాల (దీ.ూా.ా) లో ప్రవేశాల కోసం విద్యార్థుల ఎంపికను లక్కీ డిప్ ద్వారా అదనపు కలెక్టర్ నగేష్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో విధ్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో పూర్తి స్థాయిలో ఉచితంగా విద్యను భోదించడంతో పాటు వారికి అవసరమైన బోజన, వసతి సౌకర్యాలను కూడా పూర్తిగా ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు ఉత్తమ పలితాలను సాదించి సమాజంలో ముందు స్థానంలో ఉండాలని ఆయన సూచించారు. లక్కి డిప్ ద్వారా ఎంపికైన విద్యార్థుల వివరాలు తెలియజేస్తూ. మూడవ తరగతిలో మొత్తం 10 సీట్లు ఉండగా అందులో 33% భాలికల రిసర్వేషన్ కోటా కింద 03 మంది భాలికలు మరియు జనరల్ కోటా కింద 7 మంది బాలురు, 5వ తరగతిలో 05 సీట్లు ఉండగా అందులో 33% భాలికల రిసర్వేషన్ కోటా కింద ఒక్కరు భాలిక మరియు జనరల్ కోటా కింద ఒక్కరు భాలిక, 3 మంది భాలురు అలాగే 8వ తరగతిలో 05 సీట్లు ఉండగా అందులో 33% భాలికల రిసర్వేషన్ కోటా కింద ఒక్కరు భాలిక మరియు జనరల్ కోటా కింద 4 మంది భాలురు బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీమతి. వి . నీలిమ, గిరిజన వసతి గృహ అధికారులు డి. లింగమూర్తి మరియు కార్యాలయ సిబ్బంది జి. శ్రీకాంత్, సమీర్, పి. శ్రీకాంత్, కె. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు



**అల్లాదుర్గం మే 14 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్, ఎంఈఓ లక్ష్మణ్ లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు భాగంగా, మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా లభిస్తుందని, ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివించేలా తల్లిదండ్రులు చూడాలని సూచించారు. బడేడు పిల్లలు బడిలో చేర్పించాలని, విద్య మానేసిన పిల్లలు బడిలో చేర్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ సారిక మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు బాల బాలికలు హెచ్ పి ఏ వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు. వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయం, , 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి, కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధికి అందించండి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి లోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా 2025-2026 సంవత్సరానికి సంబంధించిన ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా చేపట్టబోయే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని వడక్ పల్లి కోట అభివృద్ధి కోసం హెచ్ఎండిఏ అధికారులతో చర్చించడం జరిగిందని.. రెవెన్యూ శాఖ తరపున ఎన్ఓసి జారీ చేయాలని కోరారు. హెచ్ఎండిఏ నిధులతో కోటను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగాస్పందించినకలెక్టర్..ప్రజోపయోగ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పేట మున్సిపాలిటీలో కోటి 60 లక్షల అవినీతి

**- గత అధికారుల ఆధ్వర్యంలో తప్పుడు లెక్కలు -కలెక్టర్ చర్యలకు ఫిర్యాదు**

**రామాయంపేట ప్రజా జ్యోతి 14 మేః** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఈ అవినీతికి బాధ్యత వహించవలసిందిగా మున్సిపల్ చైర్మన్ అని తెలిపారు. రామాయంపేట బిజెపి కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు,,గత సంవత్సరం కూడా 15 ఫైనాన్స్ నుండి రెండు కోట్లు ఈ రామాయంపేట మున్సిపాలిటీకి వస్తే మొత్తానికి మొత్తంగా కోటి 60 లక్షలు దాంట్లో ఫ్రాడ్ జరగడం ఇప్పటివరకు కూడా వాటిపైన చర్యలు చేపట్టి పోవడం అనేది సిగ్గుచేటు దీనిపై మా ఎంపీ దారా మున్సిపల్ స్టేట్స్ సెక్రటరీ కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. దానిపై కలెక్టర్ కూడా చర్యలు తీసుకోనుటకు మా ఎంపీ దారా సూచించడం జరిగింది. ఇది జరిగే సంవత్సరం అవుతున్న నూతనంగా ఏర్పడ్డ మున్సిపల్ పాలకవర్గం వాటిపై వెంక్యరీ చేయకపోగా, నిన్న మొన్న జరిగిన మున్సిపల్ సమావేశంలో చైర్మన్ అధ్యక్షతన చైర్మన్ గారే మా మున్సిపల్ లో దొంగలు పడ్డారు అన్నట్టు వారికి తెలవకుండానే 30 లక్షల రూపాయలు జరిగిందని దానిపై విచారణ చేయాలని వాటికి సంబంధించిన ప్రశ్నలను తాళం వేసుకొని తాళంచెలు తీసుకొని చేరిపోయిన వెళ్లిపోవడం దీనిపై కలెక్టర్కు ఫిర్యాదు చేయడం ఒక వింతగా కనిపిస్తా ఉంది. మున్సిపల్ లో జరిగిన ఏదైతే అవినీతి ఉందో అది అవినీతి లేకపోతే దోపిడీ లేదా అర్థం కావడం లేదు ఎక్కడ పడితే అక్కడ ఎంత దొరుకుతే అంత దోచుకోవడం దాచుకోవడం అన్నాడు జరుగుతా ఉంది. మున్సిపల్ చైర్మన్ సాక్షిగానే అవినీతి జరిగిందంటే ఈ రామాయంపేటలో మున్సిపాలిటీ ఉందా అసలు లేదా అసలు ప్రజలకు సేవ చేసినందుకు మున్సిపాలిటీ ఉందా లేకపోతే అధికారులు పాలకవర్గం ఇద్దరు ఒకటే అవినీతి పేరిట ఇదంతా జరిపిస్తున్నారని అనుమానాలు కూడా కలుగుతున్నాయి. ఒక చైర్మన్ అనుమతి లేకుండా ఒక చైర్మన్ కాన్సెంట్ లేకుండా చైర్మన్ అడగకుండా చైర్మన్ కి ఏమి తెలవకుండా 30 లక్షలు రూపాయలు డ్రా చేసుకున్నారంటే ఇది కచ్చితంగా మున్సిపల్ చైర్మన్ యొక్క అసమర్థతనే దీనికి బాధ్యత వహించాలి మున్సిపల్



చైర్మన్ వెంటనే అధికారులపై చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలి దానికి బాధ్యత వహించి మున్సిపల్ చైర్మన్ రికవరీ 30 లక్షలు ఎందుకంటే మున్సిపల్ చైర్మన్ గారు అడ్మినిస్ట్రేషన్ మంచిగా ఉన్నట్లయితే ఈ విధమైన దోపిడీ అనేది జరగదు అవినీతి అనేది జరగదు రామాయంపేట మున్సిపాలిటీలో అసలు మున్సిపల్ చైర్మన్ ఉన్నారా పాలకవర్గం ఉందా అసలు ఏం అర్థం కాని గందరగోళ పరిస్థితుల్లో ఈరోజు రామాయంపేట ప్రజలు ఉన్నారు . రామాయంపేట ప్రజల నుండి నిన్న మొన్ననే ఇంటి బండి పేరిట 20, 30 లక్షలు వసూలు చేసి పందికొక్కు లా దోచుక తింటున్నారు. రామాయంపేట మున్సిపల్ ఆఫీస్ మొత్తం అవినీతిమయమైపోయింది. అసలు ప్రజలు రాజకీయ నాయకుల నమ్మాలా అధికారులను నమ్మాలా అని అయోమయ స్థితిలో కూడా ఈ రోజు రామాయంపేట మొత్తం ప్రజలు ఆలోచిస్తున్నారు. ఇంత దౌర్భాగ్యము రామాయంపేట మున్సిపాలిటీలో ఉండడం అనేది చాలా సిగ్గుచేటు అయిన విషయము మేం భారతీయ జనతా పార్టీగా ఒకటే అడుగుతా ఉన్నాం అవినీతి అధికారుల పేరు చర్యలు తీసుకోవాలి 30 లక్షల తో పాటు ఒక కోటి 60 లక్షల కూడా వెంటనే రికవరీ చేయాలని చెప్పేసి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తా ఉన్నాం . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ శంకర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ పట్టణ మాజీ అధ్యక్షులు భానుచందర్ జిల్లా నాయకులు పట్టణ నాయకులు బాసంఅనిల్ యాదగిరి యాదవ్ సంతోష్ వెలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా పుస్తక ప్రదర్శన

**శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం**




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిః** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట ప్రభుత్వ గ్రంథాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నట్లు లైబ్రేరియన్ వి. సుజాత తెలిపారు. విద్యార్థులు, యువత, పాఠకుల్లో పఠనాసక్తి పెంపొందించడం, గ్రంథాలయ వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రదర్శనలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు సాహిత్యం, చరిత్ర,విజ్ఞానశాస్త్రం,వ్యవసాయం, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు గ్రంథాలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నట్లు చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకుఇటువంటికార్యక్రమాలుదోహదపడతాయని, విద్యార్థులు,యువతఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పాఠకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో

**పాల్గొను నారాయణ ఖేడ్లి మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్**



**కల్హే ర్. 14.మే. ప్రజా జ్యోతిః** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల్ గ్రామపంచాయతీ చెందిన దాసరి గంగారాం అన్న కుమారుడు సుజాత దేవేందర్ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి పిల్లలా నూతన వస్త్రధారణ కార్యక్రమం నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్ గారు ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలుతెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ.. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతన గృహంలో ఆ కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు. బి.పోచయ్య మాజీ పాక్స్ వైస్ చైర్మన్ దాసరి గంగారాం, మాజీ వైస్ చైర్మన్ బాలిరెడ్డి, కాంగ్రెసశ్రీనివాస్, , రాజు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారులు 'రాటుతేలిపోయారు' సదాశివపేట మున్సిపల్ సమావేశంలో చైర్పర్సన్ అధికారులపై ఫైర్




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**సదాశివపేట మున్సిపాలిటీలో అవినీతి సెగలు రేగాయి. మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ల మధ్య జరిగిన వాగ్వాదంతో కౌన్సిల్ సమావేశం హోరెత్తిపోయింది. ఆస్తి పన్నుల వసూళ్లలో అక్రమాలు జరిగాయంటూ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ అధికారులపై నిప్పులు చెరిగారు.ప్రైవేట్ స్కూల్ బిల్డింగ్లకు కమర్షియల్ పన్ను వేయాల్సి ఉండగా, అధికారుల అండదండలతో రెసిడెన్షియల్ టాక్సలు వసూలు చేస్తున్నారని కౌన్సిలర్లు మండిపడ్డారు. దీనివల్ల మున్సిపాలిటీకి భారీగా ఆదాయ గండి పడుతోందని ఆరోపించారు. వార్డులో తవ్విన బోరు బావుల విషయంలో తీవ్ర అక్రమాలు జరిగాయని, సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మెజారిటీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ మాట్లాడుతూ.. అధికారులు మరియు కౌన్సిలర్లు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని, అక్రమాలకు పాల్పడేవారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు.అధికారుల తీరుపై 'రాటుతేలిపోయారని' చైర్ పర్సన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.?మొత్తానికి సదాశివపేట మున్సిపల్ సమావేశం ఆద్యంతం వాడివేడిగా సాగింది. పన్నుల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కౌన్సిలర్లు పట్టుబట్టడంతో మున్సిపల్ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది.

# ఉత్తమ ప్రతిభకు చిరు సన్మానం

**-విద్యార్థులను సత్కరించిన ఉపాధ్యాయ బృందం**



**కొల్చారం మే 14 :(ప్రజాజ్యోతి )** పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి చదువులో రాణించి మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల తరఫున ఉపాధ్యాయ బృందం చిరు సత్కారం చేశారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రేవతి ఆధ్వర్యంలో 2025- 2026. సంవత్సరం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు ప్రతినిత్యం హాజరై మంచి హాజరు శాతం సాధించారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల తరపున ఉపాధ్యాయులు శాలువా కప్పి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.